
# తెలుగు జాతీయ సదస్సు లోగో ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** స్థానిక ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 16, 17 తేదీల్లో జరగనున్న వచన కవితా పితామహుడు కుందుర్తి జాతీయ సదస్సు గోడ పత్రికను కళాశాల ప్రిన్సిపాల్ డా॥ మహ్మద్ జాకీరుల్లా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, కమిషనర్ తెలంగాణ కళాశాల విద్య వారి సౌజన్యంతో ఈ సదస్సును తెలుగు విభాగం నిర్వహిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా॥ బి. వెంకటేశ్వరరెడ్డి, కెఎస్ఎస్ రత్నప్రసాద్, తెలుగు విభాగాధిపతి డా॥ జే.రమేష్, సీనియర్ అధ్యాపకులు కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు డా॥ సీతారాం, తెలుగు అధ్యాపకులు డా॥ జే. అనురా ధ, మేఘమాల, లక్ష్మీ కాంతం, డా॥ రవికుమా ర్, పి.వెంకటేశ్వర్లు, పూర్ణ చందర్‌రావు, ఎంవి ర మ ణ, హిందీ అధ్యాపకులు సాంబశివరావు పాల్గొన్నారు.





# ముగింపు సమావేశం

**17-12-2021 శుక్రవారం సా.04.30 గం॥ల నుండి 06.30 వరకు**

సభాధ్యక్షులు : **డా. మొహమ్మద్ జాకీరుల్లా,** ప్రిన్సిపాల్,
ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్.(ఎ), ఖమ్మం

ముఖ్య అతిథి : **డా. కె. శ్రీనివాస్,**
సంపాదకులు, ఆంధ్రజ్యోతి, హైదరాబాద్.

గౌరవ అతిథులు : **శ్రీ అల్లం నారాయణ,** అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమి, హైదరాబాద్.
**ఆచార్య ఘంటా చక్రపాణి,** పూర్వ చైర్మన్, TSPSC, హైదరాబాద్.
**ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు,** బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి.

ఆత్మీయ అతిథులు : **శ్రీ రవి మారుత్,** కళాశాల పాలకమండలి సభ్యులు.
**శ్రీ బి. ప్రసేన్,** ప్రముఖ కవి, TV5 స్పెషల్ కరస్పాండెంట్.
**శ్రీ మువ్వా శ్రీనివాసరావు,** ప్రముఖ కవి,
కాకతీయ పూర్వపాలక మండలి సభ్యులు
**శ్రీ కోటా అప్పిరెడ్డి,** సెక్రటరీ, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల,
కాకతీయ పూర్వపాలక మండలి సభ్యులు.

సదస్సు నివేదిక : **డా. సీతారామారావు**

నిర్వహణ : **డా. జరుపుల రమేష్**

**ఇబ్రహీం నిర్గుణ్‌కు** ఫ్రీవర్స్‌ఫ్రంట్ అవార్డ్ బహూకరణ
**ప్రసేన్** సికీ్ల్ పూర్తి రచనా వివేచన పుస్తకావిష్కరణ

కార్యనిర్వాహక సంఘం:
**డా. జరుపుల రమేష్**
తెలుగు శాఖాధ్యక్షులు
**డా. జె. అనురాధ**
**డా. పి. రవికుమార్**
**యం. మేఘమాల**
**ఆర్. లక్ష్మీకాంతం**
**పగిడిపల్లి వెంకటేశ్వర్లు**
**సిహెచ్. పూర్ణచందర్‌రావు**
**డా. యం.వి. రమణ**
**వై. శ్రీనివాసరావు**
**డా. గంజికుంట్ల రామారావు**

సదస్సు అధ్యక్షులు
**డా. మొహమ్మద్ జాకీరుల్లా**
ప్రిన్సిపాల్
ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్.
జి.డి.సి.(ఎ), ఖమ్మం.

సదస్సు సంచాలకులు
**డా. ఆర్. సీతారామారావు**

# వచన కవితా పితామహుడు - కుందుర్తి

## రెండు రోజుల జాతీయ సదస్సు - నివేదిక

**16,17 డిసెంబర్ 2021**

ఆధునిక తెలుగు సాహిత్యంలో వచన కవిత ప్రధాన ప్రక్రియ. వచన కవిత్వంలో అవిభాజ్యంగా ముడిపడిపోయిన పేరు కుందుర్తి ఆంజనేయులు. 1944 లో నయాగరా వెలువరించినప్పటినుండి ఆయన వచన కవితకు పెద్దదిక్కుగా మారారు. డిసెంబర్ 16, 1921 లో కుందుర్తి పుట్టారు. డిసెంబర్ 16, 2021 నాటికి శతజయంతి సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 16,17 తారీఖులలో ఖమ్మం ఎస్. ఆర్. బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ కళాశాల రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించటం జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, కమీషనర్ కళాశాల విద్యావారి సౌజన్యంతో ఆర్థిక తోడ్పాటుతో సార్థకంగా నిర్వహించటం జరిగింది.

రెండురోజుల పాటు, ఎనిమిది సాంకేతిక సదస్సులుగా సాగిన ఈ జాతీయ సదస్సులో మొత్తం 70 పత్రాలు సమర్పించబడ్డాయి. ఈ ఎనిమిది సదస్సులలో విశ్వవిద్యాలయ ఆచార్యులు, తెలంగాణ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తెలుగు సాహిత్యంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగిన కవి, విమర్శక, పరిశోధకులు తమ తమ పత్రాలను సమర్పించటం జరిగింది.

ప్రారంభ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహమ్మద్ జాకీరుల్లా గారి అధ్యక్షతన జరిగింది. సమావేశం ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పాల్గొన్నారు. కీలకోపన్యాసకులుగా ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు నందిని సిధారెడ్డి పాల్గొని విస్తృతంగా ఉపన్యసించారు. కుందుర్తి తెలంగాణ పై కావ్యం రాయటమే కాకుండా తెలంగాణలో వచన కవిత్వ వ్యాప్తికి ఉద్యమ తుల్యంగా కృషిచేశారని అటువంటి కవి శతజయంతిని తెలంగాణలోని ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎంతో ఆలోచనాత్మకంగా సాగిన వారి కీలకోపన్యాసం పరిశోధకులకు కొత్త ప్రతిపాదనలకు ప్రేరణగా నిలిచింది. ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యక్షులు ఎంతో విలువైన విషయాలను చెప్పారు. కుందుర్తి వచన కవిత్వానికి చేసిన దోహదం గురించి ఒక ప్రత్యేక సమర్పణ స్థాయిలో చేశారు. ప్రారంభ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయం డీన్ సి.డి.సి. ఆచార్య బన్న ఐలయ్య, తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు తాము పత్ర సమర్పణలతో పాటుగా ఎన్నో విలువైన విషయాలను ప్రతిపాదించారు. ఈ సమావేశంలో తెలుగు శాఖాధ్యక్షులు డా.బరుపుల రమేష్ తెలుగు విభాగం తలపెట్టిన సదస్సు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు సదస్సు లక్ష్యాన్ని ప్రకటించారు.ప్రారంభ సమావేశంలో గవర్నింగ్ బాడీ సభ్యులు శ్రీ రవిమారుత్, పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శి జక్కంపూడి నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లాకు చెందిన సాహిత్య ప్రముఖులు హాజరు అయ్యారు.

**తొలిసమావేశం:**

డా. జి. బాల శ్రీనివాసమూర్తి తొలి సమావేశానికి అధ్యక్షులుగా తెలంగాణ వచన కవిత దశ - దిశలలో కుందుర్తి ప్రభావం గురించి విశ్లేషణాత్మక పత్ర సమర్పణ చేశారు. కుందుర్తి ఆంజనేయులు గారితో



కలిసి పని చేసిన డా. నాళేశ్వరం శంకరం కుందుర్తి జ్ఞాపకాలను వివరించారు. జి.డి.సి. కామారెడ్డి తెలుగు సహాయ ఆచార్యులు డా. శంకరయ్య కుందుర్తి 'తెలంగాణ' కావ్యం గురించి వస్తువు వాస్తవికతలను చర్చించ జేశారు. నగరంలో వాన 'జీవిత చిత్రణ' పేరిట డా.పి.విజయలక్ష్మి పత్రం సమర్పించారు. డా.బి. రాములు కుందుర్తి కవిత - అభివ్యక్తి నవ్యతను విశ్లేషించి చూపారు. ఆముద్రిత కావ్యం - తాత్వికత గురించి ఖమ్మం కళాశాల సహాయ ఆచార్యులు డా. జె. అనురాధ వివరించారు. నయాగరా కావ్యంలోని మస్సంలో కుందుర్తి పేరిట గుంటూరు జి.డి.సి.సహాయ ఆచార్యులు డి. ధాత్రి కుమారి పత్ర సమర్పణ చేయటం జరిగింది. తొలి సమావేశానికి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు సమన్వయ కర్తగా వ్యవహరించారు. తొలి సదస్సు తమతమ జరుగబోయే సదస్సులకు కుతూహలం అనే ద్వారాలు తెరిచింది.

**రెండవ సమావేశం:**

16.12.21 గురువారం నాడు మధ్యాహ్నం 2-10 నుండి 3.30 గంటల వరకు రెండవ సమావేశం ఎన్. వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. కుందుర్తి కవిత్వ కృషిని విప్లవ కవిత్వం విషయంగా అందనావేసే ప్రయత్నం జరిగింది. వచన కవితా వసమాలిగా కుందుర్తిని పేర్కొంటూ జి.డి.సి. గుంటూరు ఆచార్యులు కె. సురేష్ పత్ర సమర్పణ చేశారు. తార డిగ్రీ కళాశాల సంగారెడ్డి సహాయ ఆచార్యులు డా. రాపోలు శ్రీనివాస్, కుందుర్తి దండియాత్ర గురించి వచన కవితా సొగసులు తీరును ఆవిష్కరించారు. కుందుర్తి పై విశేష పరిశోధన జరిపిన డా. రఘువర్మ 'నాలోని నాదాలు' ధ్వని పూర్వకంగా వినిపించగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు నందవరం మృదుల 'మేఘమాల' కావ్యం - కవితాత్మకతను విప్పి చెప్పారు. వచన కవితలో నాటకాలు రాసిన కుందుర్తి ఆచార్య గారి ఆమ్రపాలి నాటకం గురించి మహబూబాబాద్ సహాయ ఆచార్యులు ఆర్. రత్నమాల తెలిపారు. కుందుర్తి కవిత్వంలో మహిళా జీవితం గురించి వరంగల్ సాంఘిక డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు జక్కవర్మ వివరించారు. డా. జె. అనురాధ సమన్వయకర్తగా ద్వితీయ సమావేశం నిర్వహించబడింది.

**మూడవ సమావేశం:**

తొలిరోజు మూడవ సమావేశం 3-45 నుండి 5 గంటల వరకు జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కిరిమింద్ర లావణ్య సమకాలీన సాహిత్యం - కుందుర్తి ఆలోచనలు అంశం పై పత్రం సమర్పించారు. వింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల సహాయ ఆచార్యులు డా. ఎ. శ్యామల కుందుర్తి యుగే యుగే - సామాజికాంశాలు పై పత్రం సమర్పించారు. నల్గొండ జి.డి.సి. సహాయ ఆచార్యులు డా. తండు కృష్ణ కౌండిన్య ఇదీ నా దేశం - సామాజిక దృక్పథం పై వర్తమాన కవిత్వ విశేషాలను తెలిపారు. కుందుర్తికి కవితామే ప్రగతి శీల్ విచార్ పేరిట ఖమ్మం డిగ్రీ కళాశాల హిందీ అధ్యక్షులు ఎ. సాంబశివరావు హిందీలో పత్రం సమర్పించారు. హైదరాబాద్ ఎ.వి. కళాశాల అధ్యాపకులు డా. అల్లెం దత్తయ్య కుందుర్తి కవిత్వం - సూక్తి నిధిత్వం అనే అంశం పై సమర్పించారు. కళాశాల తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వి. రవికుమార్ నిర్వహణ, సమన్వయ కర్తగా వ్యవహరించారు.

**నాలుగవ సమావేశం:**

16.12.21. గురువారం 5.10 నుండి 6.30 వరకు జరిగిన నాలుగవ సమావేశానికి బెంగళూరు విశ్వవిద్యాలయం అధ్యక్షులు ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి అధ్యక్షత వహించారు. వచన కవితామూర్తి కుందుర్తి

పై విశేష పత్రం సమర్పించారు. కుందుర్తి కవిత్వంలోని సమైక్య దృక్పథం గురించి హయత్ నగర్ జి.డి.సి. సహాయ ఆచార్యులు డా. వెల్దండి శ్రీధర్ పత్రం సమర్పించారు. కుందుర్తి సాహసయాత్ర - పరిశీలన పేరిట డా. మామిడాల రమేష్ జి.డి.సి. కూకట్ పల్లి పత్రం సాహసభావనను వివరించారు.వచన కవిత్వంలోని విప్లవ భావాలను గూర్చి డా. ఎ. వి. రమణ ప్రియదర్శిని డిగ్రీ కళాశాల అధ్యాపకులు మాట్లాడారు. దీర్ఘ కవితా నిర్మాణం ఎట్లా జరిగిందో భగవంతునికి బహిరంగలేఖ ఆధారంగా దివిజాదేవి వివరించారు. కుందుర్తి కవిత్వంలోని మానవీయతను, దృక్పథం విశిష్టతను, జి.డి.సి. హయత్ నగర్ సహాయ ఆచార్యులు డా. చింతల రాకేశ్ భవాని వివరించారు. తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి యం. మేఘమాల సమన్వయ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించారు.

**ఐదవ సమావేశం:**

మొదటి రోజు ఒక సమాంతర సమావేశం కూడా అదనంగా 5.10 నుండి 6.30. వరకు నిర్వహించటం జరిగింది. ఈ సదస్సులో త్యాగరాయ కళాశాల చెన్నై డా.మురికిత్తం కుందుర్తి అనువాదములలో పసిడి పలుకులు, జి.డి.సి. దేవరకొండ సహాయ ఆచార్యులు జల్లా విశ్వనాథ్ కుమార్ వేకువ వెలుగులు - సంఘటన, సంవేదనలు గురించి, నేలకొండపల్లి జి.డి.సి. సహాయ ఆచార్యులు రామాల కోటయ్య కుందుర్తి రచనలు - అభ్యుదయ వాదం పై పత్రం సమర్పించారు. కె. యు. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు మంథిని శంకర్ కుందుర్తి కవిత - బౌద్ధ ధర్మాలు గురించి పత్రం సమర్పించారు. వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల డా. అమ్మిన శ్రీనివాస రాజు నది నాదేశం - అనుశీలన జరిపారు. వెల్లంపల్లి సహాయ ఆచార్యులు డి. లక్ష్మీనరసింహం కుందుర్తి కవిత్వం - రూపకం పై పత్రం పంపారు. ఎ హోమెజ్ ఐడియా ఆఫ్ నేషనలిజం పై ఖమ్మం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ టి.నాగూర్ మాట్లాడారు. 'కుందుర్తి కవిత్వం - అనుస్వజనలు' పై ఖమ్మం కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.ఎస్.ఎస్. రత్న ప్రసాద్ జి.డి.సి. పాల్వంచ సహాయ ఆచార్యులు డా. టి. అరుణ కుమారి వచన కవితా పితామహ కుందుర్తి ఏక వివేచన పేరిట పత్ర సమర్పణ చేశారు. ఆర్ లక్ష్మీకాంతం సమన్వయం చేశారు.

**ఆరవ సమావేశం:**

రెండవరోజు 17.12.2021 న ఆరవ సమావేశం ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జరిగింది. ఇందులో ఖమ్మం డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు డా. జరుపుల రమేష్ 'కుందుర్తి కవిత జయిస్తుంది - విశ్లేషణ' అంశం పై, ప్రముఖ సాహితీ వేత్త తాటికొండల నరసింహారావు 'శిక్ష ఏమిటి? ఎందుకు? పేరిట, ఖమ్మం కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల డా. సిహెచ్. ఆంజనేయులు ఇది నా జెండా రాజకీయాలు గురించి పత్ర సమర్పణలు చేశారు.

కుందుర్తి కవిత్వంలోని ప్రతీకల తీరు తెన్నులను ఖమ్మం కళాశాల సహాయ ఆచార్యులు డా.సి. రవికుమార్ వివరించారు. మరొక అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు 'నగరంలోని - తులనాత్మక పరిశీలన జరిపారు. కుందుర్తి కవిత్వంలోని పోలికలు గురించి డా.ఎం. వెంకటరమణ వివరణాత్మక పత్రాలు సమర్పించారు. సిహెచ్. పూర్ణచందర్ నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.

**ఏడవ సమావేశం:**

17.12.21 శుక్రవారం 11.0 గం. నుండి 12.30. వరకు ఏడవ సమావేశం జరిగింది. డా. బి.ఆర్.



అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు అధ్యక్షులుగా అభ్యుదయ కవితావేత్తగా కుందుర్తి బహుముఖ్యమూర్తిత్వం విశదీకరించారు. కళాశాల తెలుగు సహాయ ఆచార్యులు సిహెచ్. పూర్ణచందర్ 'శిక్ష ఏమిటి - ఇతివృత్తం' సామాజికత గురించి వివరించగా, ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల హిందీ సహాయ ఆచార్యులు కుందుర్తి కె కావ్యకీ ప్రాసంగికత - మేరే విచారే సందర్భమే అనే అంశం పై నల్లగొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా. మద్దిరాల సత్యనారాయణ రెడ్డి కుందుర్తి కవిత్వం - పండుగలు గురించి, జి.డి.సి. ఇల్లందు సహాయ ఆచార్యులు డా. చేకూరి రమేష్ 'కుందుర్తి కవిత్వ దర్శనం పై ప్రసంగ పత్రాలను సమర్పించారు. ఈ సదస్సు సమన్వయ నిర్వహణ బాధ్యతను డా. యం. వి. రమణ నిర్వర్తించారు.

**ఎనిమిదవ సమావేశం:**

రెండవరోజు 17.12.2021 ఎనిమిదవ సమావేశం 12.30 నుండి 1.45 వరకు జరిగింది. ప్రభుత్వ సిటీ కళాశాల సహాయ ఆచార్యులు డా.జె.గిరిజ అధ్యక్షులు 'కుందుర్తి వచన కవిత నాటకాలు' అంశం పై పత్రం సమర్పించారు. కుందుర్తి కవిత్వంలోని సరళత - ప్రధాన శీలతల గురించి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు శ్రీరి సదాశివ సమర్పించారు. నగరంలోని వాన - ప్రకృతి చిత్రణ పై జి.డి.సి. జమ్మికుంట సహాయ ఆచార్యులు, ఖమ్మం డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు మేఘమాల 'దండయాత్ర - జాతీయ భావ సూర్తి' పై పత్ర సమర్పణ చేశారు. జి.డి.సి.సత్తుపల్లి సహాయ ఆచార్యులు ఇనపనూరి కిరణ్ కుమార్ 'మేఘమాల కావ్యం - వ్యంగ్యం' పై పత్రం పంపారు. ఖమ్మం డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు వై. శ్రీనివాస రావు 'కుందుర్తి కవిత్వం - చీకటి వెలుగులు' గురించి లోతైన అవగాహనను అందించారు. డా. సి. యాదగిరి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశోధకులు 'కుందుర్తి కావ్య దృష్టి' గురించి మాట్లాడారు. డా. జి. రామారావు అతిథి అధ్యాపకులు సమావేశ నిర్వహణ చేశారు.

శుక్రవారం తొమ్మిదవ సమావేశం 2.30. నుండి 4.15 వరకు డా. కోయ కోటేశ్వర్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రభుత్వ సిటీ కళాశాల అధ్యక్షతన జరిగింది. జి.డి.సి. గోదావరి ఖని సహాయ ఆచార్యులు డా. తక్కెళ్ళ సురేష్ 'తెలగాణ కావ్య ఎగిరిపోయాక - భావ సౌందర్య వీక్షణం' గురించి మాట్లాడారు. జి.డి.సి. నేలకొండపల్లి సహాయ ఆచార్యులు డా. ఎ. పరంజ్యోతి 'హంస ఎగిరిపోయింది - పరిశీలన' పై మాట్లాడారు. ఖమ్మం డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు డా. జి. రామారావు కుందుర్తి కవిత్వం దళిత దృక్పథం గురించి విశ్లేషించారు. ఖమ్మం కళాశాల అధ్యాపకులు డా. ఆర్. సీతారామారావు 'కుందుర్తి రచనలు - పరిశోధకులు - విమర్శకులు' అంశం పై, ఖమ్మం సహాయ ఆచార్యులు ఆర్. లక్ష్మీకాంతం 'మేఘమాల సామాజిక చిత్రణ' పై విలువైన పత్ర సమర్పణలు చేశారు. వై. శ్రీనివాస్ రావు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

**సదస్సు సమాపనోత్సవం:**

రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, విశిష్ట అతిథిగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఆచార్య ఘంటా చక్రపాణి పాల్గొన్నారు. అట్లాగే ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కళాశాల పాలక మండలి సభ్యులు రవిమారుత్, ప్రముఖకవి ప్రసేన్, తెలుగు విభాగం అధ్యక్షులు డా. జరుపుల రమేష్, ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. గత యాభై ఏళ్లుగా కుందుర్తి స్థాపించిన ఫ్రీవర్స్ ఫ్రంట్ ఆచార్య

ఖమ్మం కవి ఇబ్రహీం నిర్గుణ్‌కు ప్రకటించగా అవార్డును ఈ ముగింపు సభలో ప్రధానం చేశారు. అట్లాగే ప్రముఖకవి ప్రసేన్ సాహిత్యం పై వెలువరించిన వ్యాస సంపుటిని ఆచార్య చక్రపాణి ఆవిష్కరించారు. సదస్సు కన్వీనర్ ఆర్.సీతారామారావు నివేదిక సమర్పించటం జరిగింది.

ముఖ్య అతిథి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అభ్యుదయ ప్రగతి శీల ఆధునిక కవిగా కుందుర్తి నిలిచారని ఆయన వచన కవితా ఉద్యమం నేడు బహుముఖాలుగా విస్తరిల్లిందన్నారు. భిన్న సామాజిక అస్తిత్వాలకు చెందిన కవులు తమ అనుభవాలను, సామాజిక ఆవేదనలను వ్యక్తీకరించటానికి వచన కవిత ఒక ప్రధాన ప్రక్రియలుగా దోహదపడిందని ఆ రీత్యా కుందుర్తి చేసిన దోహదాన్ని మననం చేయడానికి ఈ సదస్సు ప్రేరణ, ఉత్సాహాలను ఇచ్చిందన్నారు. తెలుగు విభాగం కృషిని అభినందించారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లంనారాయణ మాట్లాడుతూ కుందుర్తి శతజయంతి సందర్భంగా సదస్సును ఖమ్మంలోని డిగ్రీ కళాశాల నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. కుందుర్తి రెండు రాష్ట్రాలకు చెందిన కవిగా ఉమ్మడి ఆస్తి అని అన్నారు. కళాశాలలు ఉన్నత విద్యారంగంలో నిర్వహిస్తున్న పాత్రకు ప్రమాణబద్ధ పరిశీలనకు ఇటువంటి సదస్సులు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉన్నత విద్యామండలి, కమీషనర్ కళాశాల విద్యవారు సదస్సు నిర్వహణకు ఆర్థిక చేయూతనివ్వటం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ సదస్సు వచన కవిత్వం పై ముందుముందు జరుగబోయే సదస్సులకు నమూనాగా నిలుస్తుందన్నారు.

ఆచార్య చక్రపాణి మాట్లాడుతూ ఖమ్మంలో సాహిత్యానికి, సాహిత్యకారులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ సమాజం పట్ల పూర్తి అవగాహనతో కుందుర్తి రచనలు చేశారని, తెలంగాణ సమాజంలోని ప్రతి అంశాన్ని అణువణువును పరిశోధించి తన కవిత్వంలో ఆవిష్కరించారని కొనియాడారు. సదస్సుల నిర్వహణ అంత తేలికైన విషయం కాదని కోవిడ్ లాంటి పాండమిక్ ఉన్న కాలంలో భౌతికంగా సదస్సు నిర్వహణకు ముందుకు రావటం కళాశాల పరిశోధన పటిమకు , జిజ్ఞాస సంకల్పాలకు సూచన అన్నారు. ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు సదస్సు విశిష్టతను ప్రశంసించారు. సదస్సు సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, కవితా రచన పోటీలలో విజేలయిన వారికి అతిథులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. తెలుగు విభాగాధ్యక్షులు డా. జరుపుల రమేష్ మాట్లాడుతూ తెలుగు విభాగం ప్రణాళికాబద్ధంగా సదస్సును ప్రత్యేక శ్రద్ధాసక్తులతో నిర్వహించిందని, అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు కళాశాల ప్రిన్సిపాల్ ఎంతగానో సహకారం అందించారని తెలిపారు. ముగింపు సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి. వెంకటేశ్వర్ రెడ్డి, రత్నప్రసాద్‌లు ఆత్మీయ సందేశం ఇచ్చారు. పరీక్షల నియంత్రణాధికారి డా. యస్.గోపి తెలుగు విభాగం కృషిని కొనియాడారు. ఖమ్మం జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహితీ వేత్తలు పరిశోధకులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహభరితంగా ముగింపు సమావేశంలో పాల్గొన్నారు.

**సదస్సు సాధించినది ఏమిటి?**

ఉన్నత విద్యామండలి, కమీషనర్ కళాశాల విద్య, రూసా ఆర్థిక చేయూత, సహకారాలతో నిర్వహించిన 'వచన కవితా పితామహుడు – కుందుర్తి' పై సదస్సు ఫలప్రదంగా, సార్థకంగా ముగిసింది.

–ఈ సదస్సు ఆధునిక వచన కవిత్వంలో కుందుర్తి పాత్రను, స్థానాన్ని అంచనా వేసి సరికొత్త అవగాహనను ఇచ్చింది.

–కవుల శతజయంతుల సందర్భాన్ని పురస్కరించుకొని ఆయా కవి రచయితల సాహిత్యకృషిని అంచనా వేసేందుకు డిగ్రీ కళాశాలల తెలుగు విభాగాలు ముందుకు రాగలవనే ప్రేరణ నమ్మకాన్ని ఇచ్చింది.

– కుందుర్తి రచనలను సదస్సు ఆయా చారిత్రక కాల, ఉద్యమ ధోరణుల నేపథ్యంలో అనుశీలించి నూతన ప్రతిపాదనలతో పత్రాలు రూపొందేందుకు దోహదమిచ్చింది.

–కుందుర్తి వచన కవిత్వానికి అందించిన సాహిత్యభావనలను పునఃపరిశీలించి వాటి ప్రాసంగికతను విపులంగా చర్చించి కొత్త ఆలోచనలకు దారులు తీసింది.

–ఎప్పటికప్పుడు సాహిత్య ప్రక్రియలలోని భావనలను సమకాలీన అవగాహనతో పరిశోధనలను ముందుకు తీసుకోపోవడానికి నూతన ప్రతిపాదన మార్గాలను చూపింది.

–కవుల స్థానాన్ని వారి రచనలలో పాటుగా వివిధ వాద, ఉద్యమ ధోరణుల నేపథ్యంలో అందానాకట్టాలనే అవగాహనను ఇచ్చింది.

–పరిశోధకులకు, డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు కొత్త శక్తిని ఉత్సాహ ప్రేరణలను అందించింది.

–పరిశోధన, అధ్యయనాల అవసరాలను అధ్యాపకులు మరింత స్పష్టంగా గుర్తించేందుకు తోడ్పడింది.

* * *



# వేడుకగా కుందుర్తి జయంతి



జ్యోతిప్రజ్వలన చేస్తున్న తాటికొండ రమేష్



మాట్లాడుతున్న రమేష్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 16 (ప్రభ న్యూస్): సమాజంలోని అట్టడుగు వర్గాల బతుకు చిత్రమే వచన కవితా పితామహుడు కుందుర్తి ఆంజనేయులు వచన కవిత్వం ద్వారా బలంగా చాటారని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. 21వ శతాబ్దాన్ని ప్రభా వితం చేసిన కవిగా తెలియజేశారు. గురువారం ఎస్ఆర్ అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర మహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన కుందుర్తి శత జయంతి సదస్సులో తాటికొండ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచన కవితా పితామహుడు కుందుర్తి పై జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. కుందుర్తి వచన కవిత్వంలో అనేక ప్రయోగాలు చేశారన్నారు. ఒక గొప్ప కవిగా నయగరా జలపాతంలా ఆయన సాహిత్య ప్రక్రియ కొనసాగిందని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వరంగల్ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బన్న అయిలయ్య మాట్లాడుతూ.. కుందుర్తి కవిత్వం ప్రజాస్వామిక కవిత్వం, ప్రజల భాషే తనదిగా భావించి అద్భుతమైన కవిత్వాన్ని రాశారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కుందుర్తి పాత్ర లేని వచన కవిత్వాన్ని ఊహించలేమన్నారు. ప్రముఖ కవి యాకుబ్ మాట్లాడుతూ.. ఖమ్మం కళాశాల విభిన్నంగా సదస్సును, విద్యార్థులకు కుందుర్తిపై వ్యాసరచన క విత్వ రచన నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలుత తెలుగు కళాశాలఅధ్యాపకులు డాక్టర్ పి.రవికుమార్ స్వాగతం పలికారు. ఈ సదస్సులో రెండు తెలుగు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళేశ్వరం శంకరం, వేణుగోపాల్, బెంగుళూరు విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆశాజ్యోతి, తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ బాలశ్రీనివాసమూర్తి, రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగు ఆచార్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కుందుర్తి శతజయంతి



[illegible]




# అభ్యుదయ, ప్రగతిశీల కవి కుందుర్తి



ప్రతిభ కనబర్చిన విద్యార్థిని లావణ్యను అభినందిస్తున్న అల్లం నారాయణ తదితరులు

- కవిత్వ సాధనకు ఆదర్శనీయుడు ఆంజనేయులు
- జాతీయ సదస్సు ముగింపు సభలో ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం




మాట్లాడుతున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

**ఖమ్మం సహకారనగర్ :** తెలుగు సాహిత్యంలో అభ్యుదయ, ప్రగతిశీల, ఆధునిక కవిగా కుందుర్తి ఆంజనేయులు నిలిచిపోతారని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్ అన్నారు. నగరంలోని ఎస్ఆర్అండ్‌బీ జీఎన్ఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యాన రాష్ట్ర ఉన్నత విద్యామండలి కమిషనర్ కళాశాల విద్య, రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో కుందుర్తి శతజయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ జకీరుల్లా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆధునిక కవిత్వ సాధన దశలో ప్రతీ ఒక్కరికి కుందుర్తి ఆదర్శమన్నారు. ఆధునిక వచన కవితా పితామహుడు కుందుర్తి శతజయంతి సందర్భంగా ఖమ్మంలో సదస్సు నిర్వహించటం అభినందనీయమన్నారు. అనంతరం టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఖమ్మంలో సాహిత్యానికి, సాహిత్యకారులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అలాంటి చారిత్రక ప్రదేశంలో డాక్టర్ సీతారాం ఆధ్వర్యంలో సదస్సు జరగటం ఆనందంగా ఉందని తెలిపారు. ఆ తర్వాత జిల్లాకు చెందిన పాత్రికేయులు, కవి ప్రసేన్ రచించిన 'సిక్స్త్ పూర్తి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుత సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి కాళోజీ అవార్డు గ్రహీత, తెలుగు అధ్యాపకులు డాక్టర్ సీతారాం సదస్సు నివేదిక సమర్పించగా, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బుదాటి వెంకటేశ్వర్లు సదస్సు ప్రత్యేకతలను వివరించారు. అలాగే, వ్యాసరచన, కవిత పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, కుందుర్తి అవార్డుగ్రహీత, కవి ఇబ్రహీంకు అవార్డు ప్రదానం చేశారు. కళాశాల పాలకమండలి సభ్యులు రవిమారుత్, తెలుగు విభాగం అధ్యక్షుడు డాక్టర్ జర్పుల రమేష్, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, కేఎస్ఎస్.రత్నప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్.గోపి తదితరులు పాల్గొన్నారు.






మాట్లాడుతున్న 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



కవి ప్రసేన్ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు సాహితీ స్పర్శ కలిగిస్తే ప్రయోజకులవుతారు

- కవుల రచనల్లో కుందుర్తి కవిత్వం కనిపిస్తుంది
- ఆంజనేయులు శతజయంతి ఉత్సవాల్లో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్
- కార్యక్రమానికి హాజరైన ప్రెస్అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

ఖమ్మం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సాహితీ స్పర్శ కలిగిస్తే ప్రయోజకులు అవుతారని 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, కమిషనర్ కళాశాల విద్య, రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాకీరుల్లా అధ్యక్షతన రెండు రోజులపాటు నిర్వహించిన వచన కవితా పితామహుడు కుందుర్తి ఆంజనేయులు శతజయంతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ ముగింపు సభకు కె.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్యం, వచనం అంశాల విషయంలో కవిత్వం ఊగిసలాటలో ఉన్నప్పుడు వచన కవిత్వానికే అత్యధిక ప్రాధాన్యమిచ్చినవ్యక్తి కుందుర్తి అన్నారు. కుందుర్తిని దాటుకున్నాకే ఆధునిక కవిత్వంలోకి అడుగుపెడతామన్నారు. ఆయన కవిత్వంలో అభ్యుదయ, ఆధునిక, క్రియాశీలక అంశాలుంటాయని, కవిత్వంలో కవిత్వం పాళ్ల కంటే వచనం పాళ్లు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆయన రచనల్లో ఆవేశం హద్దు మీరకుండా ఉండటంతోపాటు, నిగ్రహమూ కనిపిస్తాయన్నారు. దాదాపు అందరి కవుల కవిత్వాల్లో కుందుర్తి కవిత్వం కనిపిస్తోందన్నారు. వచన కవిత్వంపై అలంకారాలు తక్కువ ఉండేలా ఆయన రచనలు ఉంటాయని, పాఠకులు లేని పాఠ్యం ఉండదని, ఏ కవిత్వానికి అయినా పాఠకుడు ఉంటాడన్నారు. 40 ఏళ్లపాటు కవిత్వంలో ఉన్న కుందుర్తిని అందరూ గుర్తుపెట్టుకోవాలని, కొత్తగా సాహిత్యంలోకి వచ్చిన వారు కుందుర్తిని చదవా లని. వారిని చదివిన తర్వాత వచన కవిత్వంలో వారికంటే ముందుకెళ్లాలన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ కుందుర్తి రచనలు సామాన్యుడికి చేరువలో ఉంటాయని, ఇక్కడి సమస్యలను వెలుగులోకి తీసుకురావాలంటే సరళమైన కవిత్వం అవసరమని, ఆయన రచనల్లో సులభమైన, సరళమైన పదాలు ఉంటాయన్నారు. రూపం, సారం, భావం అన్న అంశాలను పరిశీలిస్తే కుందుర్తి కవిత్వాల్లో భావానికే అత్యధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. కుందుర్తి వచన కవిత్వాన్ని ఉద్యమంలా నడిపారన్నారు. కవిత్వంలో వచనం కూడా కవిత్వమే అని నిరూపించిన వ్యక్తి అన్నారు. కుందుర్తి శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం విశేషమన్నారు. టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో వచన కవిత్వాన్ని ప్రజాస్వామీకరించిన వ్యక్తి కుందుర్తి అన్నారు. అనేకమంది వెలుగొందిన కవులకు కుందుర్తి ఆదర్శమన్నారు. వచన కవిత్వాన్ని వెలుగులోకి తీసుకు రావడంలో కుందుర్తి కృషి మరవలేనిదన్నారు. అనంతరం కవి ఇబ్రహీం నిర్గుణ్‌కు 'ఫ్రీవర్స్ ఫ్రంట్' అవార్డును బహూకరించారు. ఈ సందర్భంగా కవి ప్రసేన్ 'సెక్షీ హర్ట్' రచనా వివేచన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రచనాపోటీల్లో పాల్గొన్న పలువురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తొలుత సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం సదస్సు నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యులు బుదాటి వెంకటేశ్వర్లు, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె.రమేష్, డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, కేఎస్ఎన్ రత్నప్రసాద్, ఎన్.గోపి, కళాశాల పాలక మండలి సభ్యుడు రవిమారుత్, తదితరులు పాల్గొన్నారు.